APTEL /25/A2478

# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక




సంపుటి : 01 సంచిక : 38 గుంటూరు, శనివారం 18- 10 - 2025 పేజిలు : 4 వెల. 2 /-

## దాడి చేసిన వారిపై కఠినంగా శిక్షించాలి.!!





**పెద్దవడుగూరు. అక్టోబర్ 17 క్రైమ్ కౌంటర్ సిరాము.రిపోర్టర్**మండల కేంద్రమైన పెద్దవడుగూరులో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జస్టిస్ రామకృష్ణ గవాయి దాడిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు నినాదాలు చేశారు ఈ సందర్భంగాఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ.

సుప్రీంకోర్టు న్యాయమూర్తి రామకృష్ణ గవాయి జరగిన దాడిని ఖండిస్తూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి. బిఆర్ గవాయి పై దాడిని ఖండిస్తూ, దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేయాలని, జరిగిన దాడి యావత్ రాజ్యాంగంపై ప్రజాస్వామ్యంపై దళితులపై.జరిగిన దాడిగా భావిస్తూ భారతదేశంలో దళిత వర్గాలు ప్రజలు ఏ స్థాయిలో ఉన్న ఇలాంటి ఆకృతాలు జరగడం చాలా బాధాకరమైన విషయం అని దాడికి పాల్పడినటువంటి వారిని వెంటనే శిక్షించి వారి వెనుక ఉన్న ఎంత పెద్ద శక్తులైన వారికి కూడా శిక్ష పడే విధంగా కేసు విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయాలు వెంటనే తీసుకోవాలని తహసిల్దార్ ఉషారాణి కు వినతి పత్రం అందజేశారు కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు మారయ్య మాదిగ ఎంఎస్పి మండల అధ్యక్షుడు గూడూరు రంగస్వామి ఎంఎస్పి కార్యదర్శి ప్రధాన కార్యదర్శి పెద్దలయ్య ఎంఆర్పిఎస్ కార్యదర్శి శ్రీనివాసులు ఎంఎస్పి ప్రచార కార్యదర్శి గూడూర్ రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పొదుపు పండుగ ఇంటి ప్రచారం చేపట్టిన మండల బీసీ సెల్ కన్వీనర్ గుంజగంగారావు



**(బెల్లంకొండ) (క్రైమ్ కౌంటర్) (నాయక్)** జీఎస్టీ సంస్కరణలతో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాష్ట్రంపెద్ద ఎత్తున ప్రసారం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి జివిస్టి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు దసరా నుండి దీపావళి వరకు ప్రజలపై పడుతున్న పన్ను పన్నుల భారాన్ని తగ్గించు కేంద్ర ప్రభుత్వం నిర్వహించుకోవడంతో మన రాష్ట్రానికి ప్రధాని నరేంద్ర మోడీ రావడం జరిగిందనిపెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆదేశాలు మేరకు గురువారం రాత్రి ఇంటింటి ప్రచారం నిర్వహించిన జరిగిందని మండల బీసీ సెల్ అధ్యక్షులు గంగారావు అన్నారు. మండల ప్రాథమిక వ్యవసాయ కమిటీ చైర్మన్ ఓర్చ్ ఆనంద్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణ వల్ల ప్రజలపై ఎనిమిది వేల కోట్ల రూపాయలు వరకు భారం తగ్గిందని రాష్ట్ర ప్రభుత్వం అందువల్లనే పెద్ద ఎత్తున ప్రసారం జరగాలని ఆదేశాల మేరకు మేము కూడా జివిస్టి సంస్కరణ సంబంధించినటువంటి ప్రచారాన్ని రాష్ట్ర ప్రభుత్వాన్ని మద్దతుగా మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమానికి గ్రామ పార్టీ అధ్యక్షులు ఓర్చు రాంబాబు ముక్కంటి ఏసు పాల్గొన్నారు

## సుప్రీంకోర్ట్ చీఫ్ జస్టిస్ బి.ఆర్.గ వాయ్ పై జరిగిన దాడిని ఖండించిన యం ఆర్ పి యస్ నాయకులు..




**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి,పులిమెల మాణిక్యం.**సుప్రీంకోర్ట్ చీఫ్ జస్టిస్ బి.ఆర్.గ వాయ్ పై జరిగిన దాడిని ఖండిస్తూ యం ఆర్పీ యస్ ఆధ్వర్యంలో మూడు డిమాండ్లతో కూడిన వినతిపత్రంను శుక్రవారం దుర్గి మండల తహసీల్దార్ కార్యాలయములో రెవిన్యూ ఇన్స్పెక్టర్ యోబు,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు లకు అందజేశారు.ఈ కార్యక్రమాన్ని అభినవ అంబేద్కర్ మహాజన నేత పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు చేపట్టామని పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి రమేష్ మాదిగ తెలిపారు.ఈ దాడికి నిరసనగా ఎమ్మార్పీఎస్ యువకులు, నాయకులు,అంబేద్కర్ సెంటర్ నుంచి ఎమ్మార్వో ఆఫీస్ దాకా ర్యాలీ,నినాదాలు చేస్తూ, నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా రమేష్ మాదిగ మాట్లాడుతూ జడ్జి బి.ఆర్.గ వాయి మీద దాడి భారత రాజ్యాంగం పై చేసిన దాడిగా ప్రభుత్వం పరిగనించాలని అలాగే ప్రజాస్వామ్యంలో ప్రజలకు న్యాయం చెప్పే వ్యక్తి మీద ఇలా దాడిజరగటం చాలా దురదృష్ట కరమన్నారు. దీనిని మేము ఎమ్మార్పీఎస్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గ వాయి మీద దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని,దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి కూడా శిక్షలు పడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలని ప్రభుత్వంను డిమండ్ చేశారు.సుప్రీంకోర్టులో ప్రజాస్వామిక వాదులుగ గుర్తించబడిన సీనియర్ జడ్జిలతో విచారణ చేయించాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా తగు చర్యలు తీసుకునేలా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో దుర్గి మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఎండూరి నాగరాజు,ఇంజమూరి శ్యామ్,ఆరోను, అంద్రయ్య,కనకరాజు వెంకయ్య,బోల్లెదుల్ల మరియదాన్,పుల్లయ్య,మాచర్ల వంశి,బుజ్జి, విజయ,అందుగుల పుష్పరాజు,రాయపాటి ప్రకాష్, ప్రసాద్,కందుకూరి అభిషేక్,చాట్ల మనోజ్,బొల్లెదుల అజయ్,రాయపాటి దాసు,కందుకూరి ఆశాదీప్, లోకేష్,అజయ్ చందు,చిన్నోడు , తదితరులు పాల్గొన్నారు.

## ఐక్య కార్యాచరణే విజయానికి మార్గం ప్రజా వేదిక రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి ఏసురత్నం

**చీరాల క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ రత్నం:** బాపట్ల జిల్లా చీరాలలో శుక్రవారం జరిగిన సమావేశం లో దళిత క్రైస్తవుల ఐక్యతతోనే సమాజంలో జరుగుతున్న దాడులను నివారించగలమని ప్రజా వేదిక రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి ఏసురత్నం అన్నారు. శుక్రవారం చీరాల అంబేద్కర్ భవన్‌లో ప్రజా వేదిక క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గెట్ టు గెదర్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, దేశంలో కులమతాల పేరుతో దాడులు పెరిగిపోతున్నాయని, అలాంటి పరిస్థితుల్లో దళిత క్రైస్తవులు ఐక్యంగా ముందుకు వస్తేనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఎవరికి వారు "నాకెందుకులే" అనే భావనతో దూరంగా ఉంటే వ్యక్తులపై, మతాలపై దాడులు కొనసాగుతాయని ఆవేదన వ్యక్తం చేశారు.మణిపూర్‌లో జరిగిన సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు కలసికట్టుగా ఉండి ఐక్యంగా స్పందించాల్సిన అవసరం ఉందని వక్తలు పిలుపునిచ్చారు. గతంలో ఈపురుపాలెంలో ప్రార్థనా మందిరాన్ని తొలగించమని కొందరు మతోన్మాదులు చేసిన ఒత్తిడిని గుర్తు చేసుకుంటూ, ఇలాంటి ఘటనలు తిరిగి జరగకుండా ఐక్యంగా పని చేయాలని తీర్మానించారు."ఐక్య కార్యాచరణే విజయానికి మార్గం. సహోదరుల వలె మనం కలసికట్టుగా ఉంటే ఎవరూ మన సమాజంపై




దాడి చేయలేరు," అని గుమ్మడి ఏసురత్నం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చీరాల ప్రాంతానికి చెందిన దళిత క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## గిరిజన పాఠశాలను సందర్శించిన తనిఖీ చేసిన ఎంపీడీవో సునీత



**(బెల్లంకొండ )(క్రైమ్ కౌంటర్) (నాయక్)** మండలకేంద్రం.ఎం.పీ.డీ.ఓ. పి. సునీత .బెల్లంకొండలోని ఏ.పీ. ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాయ్స్ పాఠశాలను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంద ఆమె మాట్లాడుతూ . పాఠశాలలోని నీటి సౌకర్యాలు, మరుగుదొడ్లు, వంటశాల, మరియు పాఠశాల నిర్వహణను సమీక్షించారు. పాఠశాలలో పరిశుభ్రత, నిర్వహణ, మరియు సిబ్బంది కృషి పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు.

సునీత విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి, ఆహారం నాణ్యత మరియు పరిశుభ్రతపై మంచి అభిప్రాయం తెలిపారు. పాఠశాల సిబ్బందితో మాట్లాడి, పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు మరియు అవసరాలను తెలుసుకొని, వాటిని ఉన్నతాధికారులకు పంపారు.

ఈ సందర్శనలో ఇంగ్లీష్ ఉపాధ్యాయులు యూసుఫ్ ఆహిల్ మార్గదర్శకత్వంలో విద్యార్థులు ఇంగ్లీష్ అంశాలపై చేసిన ప్రదర్శనను ఆమె వీక్షించారు. విద్యార్థుల ఆత్మవిశ్వాసం, మాట్లాడే నైపుణ్యం చూసి సునీత సంతోషం వ్యక్తం చేసి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ పెదబాబు ని మరియు కొత్తగా నియమించబడిన సిబ్బందిని అభినందించారు.

తన సందర్శన ముగింపులో పాఠశాలలో ఉన్న వసతుల పరిశుభ్రత, మరియు విద్యా ప్రమాణాలు చాలా మంచి స్థాయిలో ఉన్నాయని ఆమె ప్రశంసించారు.

## బాణాసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి క్రోసూరు మండల ఎస్సై రవిబాబు



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు క్రోసూరు న్యూస్ :** దీపావళికి భద్రతా ప్రమాణాలు పాటించాలి.. క్రోసూరు మండల ఎస్ఐ.పి.రవిబాబు.క్రోసూరు.. అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేస్తే ప్రేలుడు పదార్థాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గ క్రోసూరు మండల ఎస్ ఐ పి. రవి బాబు హెచ్చరించారు. ఈ సందర్భంగా పత్రిక ప్రకటన ద్వారా ఎస్ ఐ. పి. రవి బాబు మాట్లాడుతూ క్రోసూరు మండల పరిధి లోని 20 గ్రామాలలో ఎలాంటి అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేసిన, సరైన భద్రతా ప్రమాణాలు లేకుండా దుకాణాలు ఏర్పాటు చేసిన, విక్రయాలు జరిపిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవటం జరుగుతుందని ఎస్ ఐ హెచ్చరించారు. దీపావళిని పురస్కరించుకుని బాణాసంచా తయారీ, విక్రయదారులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా విక్రయాలు జరిపితే చట్టప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామని తీసుకుంటామన్నారు దీపావళి పండుగను కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలని ఎస్ ఐ.పి. రవిబాబు కోరారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందించిన ఎమ్మెల్యే శ్రావణ్





**ప్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** గుంటూరు జెకెసి కాలేజీ రోడ్ లోని తాడికొండ నియోజకవర్గ పార్టీ కార్యాలయం లో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన 11లక్షల 36వేల 129రూపాయల చెక్కులను లబ్ధిదారులకు,తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు

# వసతి గృహ విద్యార్థులు మన కంటి పాపలు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు క్రోసూరు న్యూస్ :** వసతి గృహ విద్యార్థులు మన కంటిపాపలు వారిని సొంత పిల్లల కంటే బాగా చూసుకోవాలి

ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్

పేద కుటుంబాల తల్లిదండ్రులు ఎక్కడెక్కడ నుంచో ఎన్నో ఆశలతో తమ పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని వసతి గృహాలకు పంపుతారని, ఈ చిన్నారులను మన సొంత పిల్లలకంటే బాగా చూసుకోవాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నతంగా ఎదిగేలా చేయి పట్టి నడిపించాలని ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ వసతి గృహ వైద్య సిబ్బందికి సూచించారు శుక్రవారం పలనాడు జిల్లా క్రోసూరు మండలం క్రోసూరు లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం వసతిగృహం మోడల్ స్కూల్ బాలికల వసతి గృహాలు ను సందర్శించి వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా బాలికలకు సిపిఆర్ పై కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కూచిపూడి ఋషి సిపిఆర్ పై డిమాండ్ స్టేషన్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించడానికి ఉపయోగించే ఒక జీవ రక్షక ప్రక్రియ కార్డియో పల్మనారి రెస్పిటేషన్ సిపిఆర్ అని ఈ ప్రక్రియ ద్వారా ఎవరైనా ఒక వ్యక్తి గుండెపోటు వల్ల గాని విద్యుత్ షాక్ వల్ల గాని నీటిలో మునిగిపోవడం వల్ల గాని శ్వాస లేదా గుండె పని చేయటం ఆగిపోయినప్పుడు ఈ సీపీఆర్ చేసి ప్రాణాలను రక్షించవచ్చు అన్నారు ఈ సి పి ఆర్ లో వ్యక్తికి కృత్రిమ శ్వాసను అందించడం, ఛాతిపై కుదింపులు చేయటం జరుగుతుందన్నారు దీని ద్వారా మెదడు మరియు ఇతర ముఖ్య అవయవాలు కు రక్త ప్రసరణ కొనసాగి వ్యక్తికి ప్రాణాపాయం తగ్గుతుందన్నారు ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ సిపిఆర్ పై విద్యార్థులకు ప్రతిజ్ఞ నిర్వహించారు వసతి గృహంలో కిచెన్ రూమ్ స్టాక్ రూమ్ పరిశీలించి సిబ్బందికి సూచనలు ఇచ్చారు విద్యార్థులకు చేతుల పరిశుభ్రత గురించి వివరించారు ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ చిలక ఇందిరా ప్రియదర్శిని హెల్త్ సూపర్వైజర్ శివుడు సి హెచ్ ఓ ఋషి ఆశ కార్యకర్త చంద్రిక వసతి గృహ ఏఎన్ఎం లు పాల్గొన్నారు

## కలెక్టర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే భాష్యం



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ని మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్

# ప్రముఖ కళాకారుడు నారాయణరెడ్డి మృతి



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** ప్రజానాట్యమండలి కళాకారుడు మృతి . పెదకూరపాడు మండల పరిధిలోని 75 తాళ్లూరు గ్రామానికి చెందిన సత్యనారాయణ రెడ్డి 70 సంవత్సరాలు అనారోగ్యముతో శుక్రవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలియపరచగా జిల్లా ప్రజానాట్య మండల కార్యదర్శి భైరభట్టం రామకృష్ణ నియోజవర్గ ప్రజానాట్యమండ కార్యదర్శిమునగోటి శ్రీనివాసరావు నారాయణరెడ్డి భౌతికయాన్ని సందర్శించిపూలమాలతో నివాళు లర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ నారాయణరెడ్డి రైతు



కుటుంబంలోజన్మించి, కళలా పట్ల ఆసక్తితో శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి నాటకంలో సిద్దయ్యగా, లక్ష్మీ తిరుపతమ్మ నాటకంలో నారదుడుగా చంద్రమ్మగా, క్రైస్తవ నాటకం రక్త బలి నాటకంలో మేరీ పాత్రలు పోషించేవారని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పేద కళాకారుల కోసం అనేక సమస్యలపై నిరంతరం శ్రమించి వారి అభివృద్ధికి దోహదపడాలని అనేక నాటకారంగాల్లో అవార్డులు రివార్డులు సాధించి పేద విద్యార్థుల కొరకు సేవా కార్యక్రమాలు అందించే విషయంలోముందంజలో ఉండేవారని నారాయణరెడ్డి మృతి ప్రజానాట్యమండలకి కళారంగానికి తీరని లోటని వారన్నారు నివాళులర్పించిన వారిలో రాష్ట్ర కౌశల్ వైసీపీ కార్యదర్శి ఈద సాంబిరెడ్డి ,ప్రగతి విద్యాసంస్థల చైర్మన్ అచ్చయ్య , వజ్రాల వెంకటరెడ్డి, అంజిబాబు, సిహెచ్ భద్ర రెడ్డి, గుంటూరు రాజు, ఉదయ్ శేఖర్ శ్రీనివాసరెడ్డి, అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, బలుసుపాడు ముసలయ్య, సిగ్గం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని నారాయణరెడ్డి భౌతికాయానికి నివాళులర్పించారు

## రైతులకు ఏవో వెంకటకృష్ణ సూచన!



**అద్దంకి: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** మండలంలోని రైతులందరికీ 25 శాతం సబ్సిడీపై ఎర్ర, తెల్ల శనగ విత్తనాలు రైతు భరోసా కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్నట్లు ఏవో వెంకటకృష్ణ శుక్రవారం తెలియజేశారు. ఒక్కొక్క ఎకరాకు 40 కేజీలు చొప్పున గరిష్టంగా ఐదు ఎకరాల వరకు ఇవ్వడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. పూర్తి ఖరీదు 7900 ఉండగా సబ్సిడీ పోను 5,925 రూపాయలు రైతులు చెల్లించవలసి ఉంటుందని వెంకటకృష్ణ తెలియజేశారు.ప్రభుత్వం నిర్దేశించిన ధరకే విత్తనాలు ఇవ్వడం జరుగుతుందనివ చెప్పారు. కావున రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# వేటపాలెం మండలంలో పారిశుధ్య నిర్వహణ మరియు రివ్యూ సర్వేలపై సమావేశం:వేటపాలెం ఎంపీడీఓ





**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి రత్నం తలతోటి వేటపాలెం, అక్టోబర్ 17:**వేటపాలెం మండల కొత్త పేట పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీఓ రాజేష్ బాబు ఆధ్వర్యంలో పారిశుధ్య నిర్వహణ మరియు ప్రస్తుతం జరుగుతున్న సర్వేలపై రివ్యూ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ సచివాలయాల సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు. రాజేష్ బాబు మాట్లాడుతూ ు "గ్రామాల్లో శుభ్రత, చెత్త సేకరణ, డ్రైనేజీ నిర్వహణ, వ్యర్థాల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి" అని సూచించారు.

ఇక ప్రస్తుతం జరుగుతున్న కౌశల్య సర్వే, ఆధార్ సర్వేలు, పారిశుధ్య సర్వేలలో ఖచ్చితమైన సమాచారం నమోదు చేయాలని ఆయన సూచించారు. ప్రజల సహకారంతో 'స్వచ్ఛ గ్రామం %–% ఆరోగ్యవంతమైన గ్రామం' సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఎంపీడీఓ వివిధ పంచాయతీల నుండి వచ్చిన నివేదికలను సమీక్షించి, పనితీరును మెరుగుపరచాలని సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది, సర్పంచులు, పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ కారంపూడిలో ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన ర్యాలీ

**క్రైం కౌంటర్ కారంపూడి ప్రతినిధి కోట.దివాకర్** భారతదేశం సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయిపై జరిగిన దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు అధ్యక్షులు పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలు మేరకు కారంపూడి మండలం కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాలు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి నల్ల జెండాలతో ర్యాలీ చేసుకుంటూ తాసిల్దారు కార్యాలయంలో అధికారులకు మెమో అందించడం జరిగినది తనంతరం విలేకరుల సమావేశంలో కారంపూడి మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు తాళ్లూరు జీవరత్నం మాదిగ మాట్లాడుతూ బి.ఆర్ గవాయి పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి తన వెనకాల ఎవరెవరో ఉన్న వారి కి శిక్ష పడేలాగా చేయాలి చదువులమ్మ తల్లి సరస్వతి అవమానం కరంగా తలదించుకునే విధంగా జరిగినది చదువు ఒక వ్యక్తిని ఉన్నతమైన స్థానంలో నిలబెడుతుంది ఎస్సీ ఎస్టీ బీసీలు ఉన్నతమైన స్థానంలో ఉన్న మీరు కింది స్థాయిలోనే ఉండాలి అనే విధంగా ఈ దాడి జరిగినది న్యాయదేవత గర్భగుడిలో ఇలాంటి దాడి జరగడం బాధాకరమైన విషయం ఇలాంటిది మళ్లీ పురాణరాతం కాకుండా చూడాలని వారిపై కఠిన శిక్షలు పడాలని అన్నారు ఇందిరా గాంధీ ఒక మాట అన్నారు విధవరాలైన నన్ను మా వర్గం వారు నన్ను గుడిలోకి రానీయలేదు గాని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్ల నేను ప్రధానమంత్రిని అవ్వగలిగాను చెప్పడం జరిగింది అలాంటి రాజ్యాంగంపై న్యాయ దేవత గుడిలో ఇలాంటి జరగకుండా చూడాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో కారంపూడి మండల ఎంఎస్పి అధ్యక్షుడు కడియం మరియదాసు మాదిగ, అధికార ప్రతినిధి కోట దాస్ మాదిగ, ప్రధాన కార్యదర్శి తాళ్లపోగు చంటి మరియు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి కార్యకర్తలు తదితరులు ఈ ర్యాలీలో పాల్గొనడం జరిగింది.



## చీరాల ప్రజా దర్బార్‌లో ప్రజల అర్జీల స్వీకరణ





**చీరాల క్రైమ్ కౌంటర్ ప్రతినిధి రత్నం:**చీరాల క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీరాల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు శ్రీ మద్దులూరి గౌరీ అమర్నాథ్ గారు పాల్గొని ప్రజల నుండి వివిధ అర్జీలు స్వీకరించారు. అందిన అర్జీలను సంబంధిత విభాగాలకు పంపించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో మొత్తం సుమారు 90 అర్జీలు స్వీకరించగా, అందులో 20 పెన్షన్ అర్జీలు, 65 ఇళ్ల స్థలాల అర్జీలు, 5 ఇతర సమస్యలకు సంబంధించిన అర్జీలు ఉన్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం గారు, ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్ గారు, జనసేన పార్టీ నాయకులు గూడూరు శివరాం ప్రసాద్ గారు, కౌన్సిలర్ సత్యానంద గారు, నాగలక్ష్మి, గాయత్రి మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడం పార్టీ యొక్క ప్రధాన లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు.

## వాడరేవు బీచ్ వద్ద సిపిఆర్ అవగాహన శిక్షణ కార్యక్రమం

**చీరాల క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ రత్నం**ఇటీవల వాడరేవు సముద్ర తీరంలో జరిగిన ప్రమాదాలు, మరణాలను దృష్టిలో ఉంచుకొని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ముందస్తు చర్యగా సిపిఆర్ (%జూ=%) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమం శుక్రవారం రామాపురంలోని పామ్ కోస్ట్ రిసార్ట్‌లో జిల్లా డిఎంహెచ్ఓ మేడం గారి ఆధ్వర్యంలో జరిగింది. పూర్ణి స్కాన్ అధినేత డాక్టర్ శ్రీకాంత్, బీచ్ రిసార్ట్ వైస్ ప్రెసిడెంట్ వీరేంద్ర, అపోలో హాస్పిటల్ డాక్టర్ రవి కిరణ్ నేతృత్వంలో బీచ్‌లో విధులు నిర్వహిస్తున్న స్విమ్మర్లకు, మెరైన్ పోలీసులకు, సివిల్ పోలీసులకు, మత్స్యకారులకు సిపిఆర్ శిక్షణ ఇచ్చారు.

డాక్టర్లు పాల్గొన్న వారికి నీటిలో మునిగిన వ్యక్తులను రక్షించే సమయంలో పాటించవలసిన ప్రాథమిక చర్యలు, పొట్టలోకి వెళ్లిన నీటిని బయటకు తీయడం, శ్వాస ఆగినప్పుడు వెంటనే సిపిఆర్ చేయడం వంటి అంశాలపై ప్రాక్టికల్ డెమో ఇచ్చారు.

జిల్లా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ, "సమయానికి సరైన చర్యలు తీసుకుంటే మునిగిపోయిన వారి ప్రాణాలను కాపాడవచ్చు" అని అన్నారు.

ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ, మెరైన్ పోలీస్ సిబ్బంది, బీచ్ రిసార్ట్ యాజమాన్యం, మత్స్యకార సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.





## శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మి అమ్మవారి దేవస్థానం నందు బహిరంగ వేలం పాట



**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా,దుర్గి మండలం,శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మి అమ్మవారి దేవస్థానం నందు వివిధ లైసెన్స్ హక్కులకు,దేవాలయం వ్యవస్థాపక ధర్మకర్త శ్రీ యాగంటి వెంకటేశ్వర్లు మరియు పర్యవేక్షణ అధికారిగా పేటస్నేగంట్ల గ్రూప్ దేవస్థానములు కార్యనిర్వహణాధికారి శ్రీ సిహెచ్.శివ నాగిరెడ్డి పర్యవేక్షణలో ఒక సంవత్సరం కాలము నకు బహిరంగ వేలం నందు హెచ్చుపాటదారులు

1. కొబ్బరికాయలు అమ్ముకోని లైసెన్స్ హక్కునకు శ్రీ మారాసు సిద్దయ్య రూ. 21,35,000/- గత సంవత్సరం రూ.20,10,000/
2. కొబ్బరి చిప్పలు ప్రోగుచేసుకొను లైసెన్స్ హక్కునకు శ్రీ కొత్త హనుమంతు రావు రూ.7,65,000/- గత సంవత్సరం రూ.7,25,000/-
3. తలనీలాలు ప్రోగు చేసుకొను లైసెన్స్ హక్కునకు సంజయ్ ఎంటర్ప్రైజెస్ వారు రూ.65,05,000/- గత సంవత్సరం రూ.28,07,000/

ద్వారా రూ. 94,05,000/-

ఆదాయము వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాణాధికారి మరియు అసిస్టెంట్ కమిషనర్ శ్రీ కె.ఆదిశేష నాయుడు తెలిపారు.


## భార్య హత్య కేసులో భర్తకు జీవిత ఖైదు!



**సంతమాగులూరు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** గ్రామానికి చెందిన రావూరి వెంకటనారాయణ కు భార్యను కత్తితో నరికి చంపిన కేసులో జీవిత ఖైదు, 8 వేల రూపాయల జరిమానాను విధిస్తూ శుక్రవారం ఒంగోలు స్పెషల్ కోర్టు న్యాయమూర్తి తీర్పునిచ్చారు. భార్యను అనుమానంతో కత్తితో నరికి చంపిన నారాయణను పోలీసులు అరెస్టు చేసి కోర్టుకు సాక్షాలను అందజేశారు. ఈ సందర్భంగా సరైన సమయంలో సాక్షాలను అందజేసి ముద్దాయికి శిక్ష పడాలి చేసిన పోలీస్ సిబ్బందిని ఎస్పీ ఉమామహేశ్వరరావు అభినందించారు.

## తల్లిదండ్రుల మందలింపుతో ఇంటి నుండి వచ్చిన బాలికను గుర్తించి తల్లిదండ్రుల వద్దకు చేర్చిన చీరాల శక్తి టీం





**చీరాల క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ రత్నం**బాపట్ల జిల్లా చీరాల కోట్ల బజారు పరిసరాల్లో ఒంటరిగా తిరుగుతున్న జాహ్నవి (17) అనే బాలికను శక్తి టీం గుర్తించింది. ఆమెతో మాట్లాడి, తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి భద్రంగా కుటుంబానికి అప్పగించారు.ఈ చర్యపై జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వర్ ఐపిఎస్, సీఐ సూరేపల్లి సుబ్బారావు, మహిళా ఎస్ఐ జి. రాజ్యలక్ష్మి, టీం సభ్యులు శివకుమారి, సుబ్బారావు, సునీతను అభినందించారు.సీఐ సుబ్బారావు మాట్లాడుతూ, "శక్తి టీం వేగంగా స్పందించకపోతే ప్రమాదం జరిగేదని" తెలిపారు. ఎస్పీ ఉమా మహేశ్వర్ తల్లిదండ్రులు, యువత పరస్పర అవగాహనతో వ్యవహరించాలని సూచించారు.

## లాండ్రీ షాప్ లో షార్ట్ సర్క్యూట్.. లక్ష నష్టం!



**కొరిశపాడు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** మెదరమెట్ల లోని స్వరూప దేవి కి చెందిన లాండ్రీ నందు శుక్రవారం షార్ట్ సర్క్యూట్ చేసుకుంది. బట్టలు డ్రై క్లీనింగ్ చేస్తుండగా ఒకసారిగా షార్ట్ సర్క్యూట్ రావడంతో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. అప్పటికే మంటల్లో బట్టలతోపాటు కొన్ని సామాగ్రిని అగ్నికి ఆహుతయ్యాయి. సుమారు లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లిందని యజమాని స్వరూప దేవి తెలియజేశారు.

## దీపావళి కాలుష్యంపై ప్రజలకు అవగాహన కల్పించిన శ్రీ సరస్వతి హై స్కూల్ విద్యార్థులు.!!






**పెద్దవడుగూరు. అక్టోబర్ 17 క్రైమ్ కౌంటర్ సిరాము.రిపోర్టర్** మండల కేంద్రంలో శుక్రవారం శ్రీ సరస్వతి హై స్కూల్ విద్యార్థులు దీపావళి రోజు జరిగే కాలుష్యంపై మరియు ప్రమాదాలపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు ప్ల కార్డులను చేతపట్టి, నినాదాలుచేస్తూ ర్యాలీగా గ్రామ పురవీధుల గుండా గుండా వెళ్ళారు. శ్రీ సరస్వతి హై స్కూల్ కరస్పాండెంట్ మారుతి ప్రసాద్ గారు మాట్లాడుతూ.. దీపావళి రోజు వెలిగించే దీపాల ద్వారా వాతావరణ సమతుల్యతను కాపాడవచ్చును అలా కాకుండా టపాసులు లాంటి పేలుడు పదార్థాల ద్వారా దీపావళిని జరుపుకుంటే ప్రమాదాలు,దీర్ఘకాల అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.రాబోయే ఈ దీపావళిని ప్రతి ఒక్కరు మన సంప్రదాయ పద్ధతులలో సంతోషంగా జరుపుకోవాలని మారుతి గారు కోరారు. చిన్నారులు రాముడు, రావణాసురుడు, సీతాదేవి వేషధారణలో వచ్చి నృత్యాలు, పాటలు పాడిన తీరు గ్రామస్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కృష్ణవేణి, పీఆర్వో కృష్ణ, ప్రధానోపాధ్యాయుడు వినయ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కె అర్ కె ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణి చేసిన సత్యనారాయణ రెడ్డి



**బిక్కవోలు క్రైం కౌంటర్ అక్టోబర్ 17.** కాకినాడ కు చెందిన సత్తి సత్యనారాయణ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులు విజయదశమి సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం కె అర్ కె ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణి చేశారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతీ రోజు నిరుపేద వృద్ధులకు మూడు పూటలా అన్నదానం చేసి ఆకలి తీరుస్తుంటారు.సుమారు 40మంది నిరుపేదలు ఇక్కడ ఆకలి తీర్చుకొంటూ వుంటారు. ఉదయం గుడ్డు పాలు, మధ్యాహ్నం సాయంత్రం భోజనాలు పెడుతుంటారు. ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉండే వృద్ధులు అందరికీ సత్యనారాయణ రెడ్డి దుప్పట్లు పంపిణి చేశారు. నిరుపేదలు అయిన ఈ వృద్ధులకు వచ్చే సీతా కాలం లో ఉపయోగం గా ఉంటుందని ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి తెలిపారు. మానవత్వం తో సత్యనారాయణ రెడ్డి చేసిన ఈ దుప్పట్లు పంపిణి వృద్ధులకు ఎంతో సాయం గా ఉంటుందని, ఈ సందర్భంగా ఆయన కు కృష్ణా రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. దుప్పట్లు తీసుకొన్న వృద్ధులు సత్యనారాయణ రెడ్డి కుటుంబం ను ఆశీర్వదించారు.

# సినిమా



## ఇంత మంచోడివి ఏంటయ్యా.. నడవలేని స్థితిలో చైల్డ్ ఆర్టిస్టు..

దక్షిణాది సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు రాఘవ లారెన్స్. కొరియోగ్రాఫర్, దర్శకుడిగా, హీరోగా ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ఇప్పటివరకు ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఒకప్పుడు చిరంజీవి నటించిన ముఠామేస్త్రి సినిమాలోని టైటిల్ సాంగ్ లో గ్రూప్ డ్యాన్సర్లలో ఒకడిగా కనిపించిన లారెన్స్.. ఇప్పుడు ఇండస్ట్రీలో తదైన ముద్ర వేశారు. ముఖ్యంగా లారెన్స్ దర్శకత్వం వహించిన కాంచన్ సిరీస్ చిత్రాలకు సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. వరుస సినిమాలతో బిజీగా ఉన్న లారెన్స్.. అటు సామాజిక సేవ కార్యక్రమాలు చేయడంలో ముందుంటారు. సినిమాల ద్వారా వచ్చిన ఆదాయం నుంచి భారీ మొత్తాన్ని సేవా కార్యక్రమాలకు ఉపయోగిస్తుంటారు. ఇప్పటికే కష్టాల్లో ఉన్న ఎంతో మందికి అండగా నిలిచారు. చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనాథలు, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు సాయం చేస్తుంటారు. అలాగే ఎంతో మంది విద్యార్థులకు స్కాలర్ షిప్స్ ఇస్తూ చదువు కొనసాగించేందుకు తోడ్పడుతున్నారు. తాజాగా నడవలేని స్థితిలో ఉన్న ఒకప్పటి చైల్డ్ ఆర్టిస్టుకు అండగా నిలబడ్డాడు.చిన్న వయసులోనే సినీరంగంలోకి అడుగుపెట్టాడు. ఎన్నో సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా కనిపించాడు. మాస్ మహారాజా రవితేజ నటించిన విక్రమార్కుడు సినిమాతో ఒక్కసారిగా ఫేమస్ అయ్యాడు. అతడి పేరు రవి రాథోడ్. తెలుగులో అనేక చిత్రాల్లో బాలనటుడిగా కనిపించారు. విక్రమార్కుడు సినిమాలో రవితేజ, రవి రాథోడ్ మధ్య వచ్చే సీన్స్ నవ్వులు పూయిస్తాయి. చిన్నప్పుడు రవి రాథోడ్ తల్లిదండ్రులు మరణించడంతో లారెన్స్ దత్తత తీసుకుని.. మంచి స్కూల్లో చదివించాడు. కానీ చదువు అబ్బలేదు. దీంతో లారెన్స్ కు తెలియకుండా స్కూల్ మానేశాడు. ఆ తర్వాత చిన్న చిన్న పనులు చేసుకుంటూ మద్యానికి బానిసయ్యాడు. ఒక్క రోజు మద్యం తాగకపోతే బతకలేను అనే స్టేజీకి చేరిపోయాడు. దీంతో అతడికి అనారోగ్య సమస్యలు వచ్చాయి. కిడ్నీలో రాళ్లు చేరి సరిగ్గా నడవలేని స్థితికి చేరుకున్నాడు. ఇటీవల రవి రాథోడ్ పరిస్థితి తెలుసుకున్న లారెన్స్.. ఒక్కసారి కలవమని సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. ఎట్టకేలకు చెన్నై వెళ్లి లారెన్స్ ను కలిశాడు రవి రాథోడ్.రవి మద్యం అలవాట్లు తెలిసి అతడిపై కోప్పడ్డాడు. లారెన్స్ కోసం ఎప్పటికీ మందు ముట్టనని మాటిచ్చాడు. ఆయన ఇచ్చిన డబ్బుతో తనకంటూ ఒక ఫోన్ కొనుక్కోని ఇప్పుడు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకుంటున్నాడు. ఇటీవల లారెన్స్ తో దిగిన ఫోటోనూ రవి రాథోడ్ తన సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. దీంతో రాఘవ లారెన్స్ మంచి మనసుపై జనాలు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రస్తుతం రవి రాథోడ్ ఆరోగ్య పరిస్థితి, ఆసుపత్రి చికిత్స విషయాలను లారెన్స్ దగ్గరుండి చూసుకుంటున్నట్లు తెలుస్తోంది.





## అల్లం చేసే ఈ 6 అద్భుతాల గురించి తెలుసా..? తప్పక తెలుసుకోండి..

మనం వంటకాల్లో రుచి కోసం ఉపయోగించే అల్లం.. కేవలం సుగంధ ద్రవ్యం మాత్రమే కాదు.. అద్భుతమైన ఔషధ గుణాలున్న సహజ నివారణి. ఇందులో ఉండే ముఖ్యమైన యాంటిఆక్సిడెంట్స్, ముఖ్యంగా జింజెరాల్స్, మన శరీరానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి. అల్లం అందించే 6 అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఇక్కడ ఉన్నాయి:నోటి ఆరోగ్యం, ఫ్రెష్ శ్వాస

అల్లంలో ఉండే జింజెరాల్స్ నోటిలోని హానికరమైన బ్యాక్టీరియా పెరుగుదలను అడ్డుకుంటాయి. ఈ బ్యాక్టీరియాయే చిగుళ్ల ఇన్ఫెక్షన్లు, పీరియాంటల్ వ్యాధులకు కారణం. అల్లం తినడం వల్ల దుర్వాసన తొలగిపోయి, మీ శ్వాస తాజాగా మారుతుంది.

రోగనిరోధక శక్తికి బూస్ట్

అల్లంలో ఉండే బయోయాక్టివ్ సమ్మేళనాలు, ప్రత్యేకించి జింజెరాల్స్, బ్యాక్టీరియా, ఫంగస్‌తో పోరాడే శక్తిని కలిగి ఉంటాయి. దీని యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి. అందుకే జలుబు, ఫ్లూ వంటి సమస్యలకు ఇది సమర్థవంతమైన నివారణగా పనిచేస్తుంది.కండరాల నొప్పికి ఉపశమనం వ్యాయామం చేసిన తర్వాత వచ్చే కండరాల నొప్పిని తగ్గించడంలో అల్లం చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. పచ్చి అల్లం తినడం వల్ల శరీరంలో మంట తగ్గుతుంది., దీని ఫలితంగా కండరాల నొప్పి మరియు అలసట నుండి త్వరగా ఉపశమనం లభిస్తుంది.

జీర్ణశక్తి మెరుగు


పచ్చి అల్లం తినడం జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. ఇది జీర్ణ ప్రక్రియను మెరుగుపరచి, అజీర్ణం, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యల నుండి ఉపశమనం అందిస్తుంది.

గుండెకు రక్షణ

అధ్యయనాల ప్రకారం.. అల్లం రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అలాగే శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. దీని ద్వారా అల్లం మన గుండె ఆరోగ్యం మెరుగవడానికి చాలా బాగా తోడ్పడుతుంది.

పీరియడ్స్ నొప్పి నివారణ

పీరియడ్స్ సమయంలో వచ్చే నొప్పి నుండి ఉపశమనం పొందడంలో అల్లం చాలా అద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో ఉండే జింజెరాల్ అనే సమ్మేళనం ఈ అసౌకర్యాన్ని తగ్గిస్తుంది. కాబట్టి ఆ సమయంలో నొప్పి నివారణ మాత్రలు వేసుకునే బదులు.. పచ్చి అల్లం నమలడం లేదా అల్లం టీ తాగడం వల్ల నొప్పి నుండి సహజంగా ఉపశమనం లభిస్తుంది. అందుకే, రోజువారీ ఆహారంలో అల్లాన్ని చేర్చుకోవడం ద్వారా ఈ అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.



## కిడ్నీలు రాళ్లు మళ్లీ మళ్లీ వస్తున్నాయా..

మూత్రపిండాలలో రాళ్లు ఏర్పడటం శరీరంలో ఆక్సలేట్స్ అధికం కావటం, అవి మూత్రంలోని కాల్షియంతో కలవడం వలన జరుగుతుంది. అందుకే, రాళ్ల సమస్య ఉన్నవారు ఆహారం విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.తప్పించాల్సిన ఐదు ఆహారాలు, పానీయాలు:

ఆక్సలేట్ అధికంగా ఉంటే: నేషనల్ కిడ్నీ ఫౌండేషన్ పరిశోధన ప్రకారం, పాలకూర, బీట్ రూట్, బాదం, స్విస్ చార్డ్ వంటి అధిక ఆక్సలేట్ ఉన్న పదార్థాల వాడకం పరిమితం చేయాలి. బదులుగా, తక్కువ ఆక్సలేట్ గల దోసకాయ, పుచ్చకాయ, అరటి పండ్లు, క్యాలీఫ్లవర్ వంటి పండ్లు, కూరగాయలు తినవచ్చు.

అధిక ఉప్పు: అధిక సోడియం తీసుకోవడం వలన మూత్రంలో కాల్షియం పెరుగుతుంది. అది రాళ్లు ఏర్పడటానికి దారితీస్తుంది. కాబట్టి ప్రాసెస్ చేసిన ఆహారాలు, ప్యాక్ చేసిన స్నాక్స్, ఫాస్ట్ ఫుడ్ పూర్తిగా నివారించాలి. వంట చేసేటప్పుడు ఉప్పు బదులుగా నిమ్మరసం, మూలికలు, మసాలాలు వాడవచ్చుచక్కెర పానీయాలు: అధిక చక్కెర, ముఖ్యంగా ఫాస్ఫోరిక్ ఆమ్లం ఉన్న కూల్ డ్రింక్స్ మూత్రపిండాలకు హాని కలిగిస్తాయి. చక్కెర కాల్షియంను మూత్రంలోకి ఎక్కువగా పంపుతుంది. ఆర్టిఫిషియల్ స్వీట్నర్స్ ఉన్న పండ్ల రసాలు, ఎనర్జీ డ్రింక్స్, ముఖ్యంగా కోలా లాంటి పానీయాలు తాగకూడదు. ఇంట్లో తయారుచేసిన తాజా పండ్ల జ్యూస్ తాగడం, ఎక్కువ మంచినీరు తీసుకోవడం ఉత్తమం.

రెడ్ మీట్: మాంసంలో, ముఖ్యంగా రెడ్ మీట్, ఆర్గాన్ మీట్, షెల్ ఫిష్‌లలో ప్యూరిన్‌లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు పెంచి, రాళ్లు ఏర్పడే ప్రమాదాన్ని పెంచుతాయి. వీటికి బదులుగా కాయధాన్యాలు, బీన్స్, శనగలు వంటి లీన్ ప్రోటీన్లు, మితమైన చికెన్, చేపలు తీసుకోవడం మేలు.

విటమిన్ సి సప్లిమెంట్లు: మాయో క్లినిక్ అధ్యయనం ప్రకారం, అధిక మోతాదులో విటమిన్ సి సప్లిమెంట్లు వాడటం వలన కొంతమందిలో రాళ్లు ఏర్పడవచ్చు. అందుకే విటమిన్ సి సప్లిమెంట్లు అధికంగా తీసుకోకూడదు. నారింజ, స్ట్రాబెర్రీలు వంటి పండ్లు, కూరగాయల ద్వారా సహజంగా విటమిన్ సి పొందవచ్చు.

## 5 మ్యాచ్‌ల్లో 4 సెంచరీలు.. కట్‌చేస్తే.. జట్టులోకి డేంజరస్ ప్లేయర్..!

భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ అక్టోబర్ 19న ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌కు సిద్ధం కావడానికి టీమిండియా మైదానంలో అవిశ్రాంతంగా కృషి చేస్తోంది. ఇంతలో ఆతిథ్య జట్టుకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. స్టార్ ఆల్ రౌండర్ గాయం కారణంగా సిరీస్‌కు దూరమయ్యాడు. ఐదు మ్యాచ్‌లలో నాలుగు సెంచరీలు చేసిన బ్యాట్స్‌మన్ అతని స్థానంలోకి వచ్చాడు. ఈ ఆటగాడు ప్రస్తుతం సగటున 100 కంటే ఎక్కువ పరుగులు సాధించాడు. దీంతో ఊహించని విధంగా లాభం పొందాడు.జట్టులో చోటు దక్కించుకున్న మార్నస్ లాబుస్చాగ్నే..

భారత్‌తో వన్డే సిరీస్‌కు ముందు ఆస్ట్రేలియా జట్టుకు మరో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. గాయం కారణంగా ఆల్ రౌండర్ కామెరాన్ గ్రీన్ జట్టు నుంచి తప్పుకున్నాడు. అతని స్థానంలో వెటరన్ బ్యాట్స్ మన్ మార్నస్ లాబుస్చాగ్నే వచ్చాడు. గత వారం వెస్ట్రన్ ఆస్ట్రేలియా తొలి షెఫీల్డ్ షీల్డ్ మ్యాచ్ సందర్భంగా గ్రీన్ స్వల్ప గాయానికి గురయ్యాడు. క్రికెట్ ఆస్ట్రేలియా గ్రీన్ గాయాన్ని ధృవీకరించింది. ముందు జాగ్రత్త చర్యగా ఆటగాడిని జట్టు నుంచి తొలగించామని, అక్టోబర్ 28న దక్షిణ ఆస్ట్రేలియాతో ప్రారంభమయ్యే తదుపరి షీల్డ్ మ్యాచ్‌కు సకాలంలో తిరిగి వస్తాడని భావిస్తున్నారు. లాబుస్చాగ్నే పునరాగమనం ఆస్ట్రేలియా బ్యాటింగ్‌ను మరింత బలోపేతం చేసింది. అతను ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. మార్నస్ లాబుషాగ్నే అద్భుతమైన ఫామ్‌లో..

కామెరాన్ గ్రీన్ తొలగింపు తర్వాత, మార్నస్ లాబుస్చాగ్నే వన్డే జట్టులోకి తిరిగి వచ్చాడు. షెఫీల్డ్ షీల్డ్ మ్యాచ్ తర్వాత ఈ కుడిచేతి వాటం బౌలర్ అడిలైడ్ నుంచి విమానంలో వెళ్లి మొదటి వన్డేకు ముందు పెర్త్‌లో జట్టులో చేరతాడు. లాబుస్చాగ్నేకి ఈ పునరాగమనం సరైన సమయంలో వచ్చింది. 30 ఏళ్ల ఈ వ్యక్తి తన చివరి 12 ఇన్నింగ్స్‌లలో కేవలం 241 పరుగులు మాత్రమే చేసి పేలవమైన పరుగుల తర్వాత ఈ సంవత్సరం ప్రారంభంలో జట్టు నుంచి తొలగించబడ్డాడు. కానీ, అతని ఇటీవలి దేశీయ ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయి.


వన్డే కప్‌లో క్వీన్స్‌ల్యాండ్ తరపున ఆడుతున్న లాబుస్చాగ్నే మూడు ఇన్నింగ్స్‌లలో 79 సగటుతో 237 పరుగులు చేశాడు. వాటిలో రెండు సెంచరీలు ఉన్నాయి. ఆ తర్వాత




అతను షెఫీల్డ్ షీల్డ్‌లో రెండుసార్లు బ్యాటింగ్ చేసి 160, 159 పరుగులు చేశాడు. మాజీ ఆటగాడిని ప్రశంసించిన లాబుస్చాగ్నే..

మార్నస్ లాబుస్చాగ్నే దేశీయ క్రికెట్‌లోకి తిరిగి రావడం అతన్ని యాషెస్ పునరాగమనం అంచున ఉంచింది. అతని పునరాగమనం వెనుక ఉన్న శక్తి మరెవరో కాదు. మాజీ భారత ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్. ఆస్ట్రేలియన్ స్టార్ షెఫీల్డ్ షీల్డ్‌లో సౌత్ ఆస్ట్రేలియాపై 197 బంతుల్లో 159 పరుగులు చేశాడు. ఇది ఐదు మ్యాచ్‌లలో అతని నాల్గవ సెంచరీ. టెస్ట్ క్రికెట్‌లో రెండేళ్ల కష్టతరమైన అనుభవం తర్వాత, అతను నిర్ణయం తీసుకోవడంలో ఇబ్బంది పడ్డాడు. 44.25 స్లో స్ట్రైక్ రేట్‌తో స్కోర్ చేశాడు. యాషెస్ ముందు లాబుస్చాగ్నే ఇప్పుడు ఉత్సాహంగా, నమ్మకంగా కనిపిస్తున్నాడు.

నివేదికల ప్రకారం, లాబుస్చాగ్ సెహ్వాగ్ బ్యాటింగ్ శైలిని అతను తిరిగి ఫామ్‌లోకి రావడానికి ప్రేరణగా పేర్కొన్నాడు. సెహ్వాగ్ విధానం బంతిని నిర్భయంగా ఆడటం అని అతను చెప్పాడు. ఇది నాకు ఒక ముఖ్యమైన అంశం. నా టెక్నిక్ గురించి నేను చాలా స్పష్టంగా, నమ్మకంగా ఉండాలని కోరుకుంటున్నాను. బంతిని చూడటం, దానిని కొట్టడం, నా ఆటను విశ్వసించడం గురించి మాత్రమే ఆలోచిస్తాను అని అతను తెలిపాడు. ఇంకా, లాబుస్చాగ్నే ఆఫ్-స్టంప్ వెలుపల తన బలహీనతను మెరుగుపరచుకోవడానికి కూడా పనిచేశాడు. ఇటీవలి సంవత్సరాలలో బౌలర్లు ఈ బలహీనతను ఉపయోగించుకున్నారని ఒప్పుకున్నాడు. కానీ, అతను ఇప్పుడు ఈ బలహీనతను అధిగమించాడు.




Printed by katikala Vara Prasad. Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.